






ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

'సజ్జల' బెదిరింపులకు భయపడేది లేదు..

ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి -అనుచరుల అరెస్టుపై ఆగ్రహం

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రభుత్వ పరంగా నిర్వహించాల్సిన పనులన్నింటినీ వదిలేసి కేవలం తనను టార్గెట్ చేస్తూ రూరల్ నియోజకవర్గంపై దృష్టిసారించి వేధింపులకు పాల్పడుతున్నారని, అయినా ఆయన బెదిరింపులకు భయపడేది లేదని ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రూరల్లో ఉన్న తన కార్యాలయంలో మాట్లాడారు. తన ప్రధాన అనుచరులను పోలీసులు అరెస్టు చేసిన విధానాన్ని ఖండించారు. ఆయన మాట్లాడుతూ నాలుగు నెలల కిందట స్థానికంగా వైసిపి కార్యకర్త లకు, కొంత మంది టిడిపి కార్యకర్తలకు వివాదం చోటు చేసుకున్న మాట వాస్తవమేనన్నారు. అప్పట్లో అది పోలీసు కేసు కాదని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని తాను నిలదీస్తున్న సమయంలో సజ్జల రామ కృష్ణారెడ్డి సూచనల మేరకు ఎస్‌సి, ఎస్‌టి, అట్రాసిటి కేసు పేరుతో విచారణ ప్రారంభిం చారన్నారు. ఈ కేసులో తన పేరు కూడా చేర్చారన్నారు. మొత్తం 11 మంది పేర్లను ఎస్‌సి, ఎస్‌టి అట్రా సిటి కేసులో పొందు పరిచారన్నారు. అరెస్టు చేసిన వారిని పోలీసు స్టేషన్‌కు తరలిం చకుండా పలు పోలీసు స్టేషన్లు తిప్పుతూ మానసి కంగా ఇబ్బందులకు గురిచేశార న్నారు. తాటి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి గతంలో కార్పొరేటర్ గా ఉండగా వైసిపి ఏర్పాడిన సమయంలో కార్పొరేటర్ పదవికి రాజీనామా చేసి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన పాదయాత్రలో పాల్గొని అడుగులు వేసిన వ్యక్తి అన్నారు. జావేద్ అనే యువకుడు ఆటో తోలుకునే యువకుడని, ముస్లిముల గొంతుక అనే కార్యక్రమానికి కార్యకర్తలను తీసు కొచ్చాడన్నారు. తనతో ఉన్నవారిని అరెస్టు చేసి తనను భయపెట్టాల్సిన చూడటం ఎవరి తరం కాదన్నారు. విద్యార్థి దశ నుంచే ఉద్యమాలు చేసే సమయంలో ఇటువంటివి అనేక చూశానన్నారు. అరెస్టుల సమాచారం తెలిసి తాను వేదాయపాళెం పోలీస్టేషన్‌కు వెళ్లానన్నారు. సిబ్బందిని ప్రశ్నించగా తమకు తెలియదని సమాధానం ఇచ్చారన్నారు. వెంటనే నగర డిఎస్‌పి శ్రీనివాసులరెడ్డికి ఫోన్ చేయగా అరెస్టు చేసింది వాస్తవమేనని, 24 గంటల్లో కోర్టుకు హాజరు పరుస్తామని చెప్పారన్నారు. తన వెంట నడిచే నాయకులు, కార్యకర్తలు బెదిరింపులకు భయ పడరని, ఆఖరికి తన డ్రైవర్లు కూడా ఖాతరు చేయరని తెలిపారు. తాను రూరల్ నియోజ కవర్గంలోనే ఉంటానని, వీలైతే అరెస్టు చేసుకోవాలని, లేదంటే తుపాకులు చూపి బెదిరించుకోవాలంటూ సజ్జలకు సవాల్ విసిరారు. రూరల్ నియోజకవర్గంలో తనను అడ్డుకోవడం ఎవరితరం కాదని, దమ్ముంటే తన మీద అధికార దర్పం చూపించాలన్నారు. ఈ అక్రమ అరెస్టులపై న్యాయ పోరాటం చేస్తామన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

మరికొన్ని అరెస్టులుంటాయ్ : డిఎస్‌పి

రూరల్ నియోజకవర్గ పరిధిలో నాలుగు నెలల కిందట టిడిపి నాయకుడు మాతంగి కష్ణపై జరిగిన హత్యాయత్నం కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్టు చేశామని, మరింత మందిని అరెస్టు చేయాల్సి ఉందని నగర డిఎస్పీ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శుక్రవారం పోలీసులు అరెస్టు చేసిన ముగ్గురు నిందితులకు సంబంధి ంచిన వివరాలను వెల్లడిం చారు. నాలుగు నెలల కిందట రూరల్ నియోజకవర్గ పరిధిలో టిడిపి నాయకుడు మాతంగి కృష్ణపై దాడి, హత్యాయత్నం ఘటన చోటు చేసుకుందన్నారు. దీనిపై కేసు నమోదైందన్నారు. కేసు నమోదు అయిన సమయంలో పోలీసులకు సాక్షులు సహకరిం చకపోవడంతో పోలీసుల దర్యాప్తు ముందుకు సాగలేదన్నారు. తాజాగా ఈ కేసుకు సంబంధించిన పలువురు సాక్షులు పోలీసులకు సాక్ష్యం చెప్పేందుకు ముందురు రావడంతో విచారణ వేగం పుంజు కుందన్నారు. ఈ కేసులో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేరు కూడా ఉందని, తమ విచారణలో ఆయన కూడా ఘటనలో ఉన్నట్లు తేలితే ఆయనపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి శ్రీనివాసులరెడ్డి తెలిపారు.



మాట్లాడుతున్న డిఎస్‌పి

కౌంటర్ సంతకం లేని ఓట్లు తొలగించాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు :శాసనమండలి ఎన్నికలల్లో ఉపాధ్యాయ ఓట్ల నమోదుకు సంబంధించి సర్వీసు సర్టిఫికేట్లపై డిఇఒ, డిసిగ్నేటేడ్ అధికార్ల సంతకాలను పరిశీలించి, అందుకు విరుద్దంగా ఉన్న ఓట్లను తక్షణమే తొలగించాలని కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబుకు ఎంఎల్‌సి ఎన్నికల కమిటీ, సిపిఎం జిల్లా సెక్రటేరి యట్ సభ్యులు ఎం.మోహన్‌రావు వినతి పత్రం అందజేశారు. డిసిగ్నేటేడ్ అధికార్లు డిఇఒ, ఆర్‌జెడి, ఆర్ఐఒ, యూనివర్సిటీ రిజిస్ట్రార్‌ల ధృవీకరణ సంతకాలు ఉన్నాయా లేదా పరి శీలించాలని కోరారు. సంతకాలు ఉంటే అవి సక్రమైనవా కాదా అన్నది ప్రతి దరఖాస్తును పరిశీలించాలన్నారు.

మాలకొండ ఆదాయం రూ. 9 లక్షలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో శనివారం భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. మహాశివరాత్రి పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేకదర్శనం, లడ్డూ ప్రసాదం అమ్మకం, అన్నదానం, విరాళాలు తదితర రూపాల్లో రూ. 9,16,495 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఆలయ సహాయ కమిషనర్ కెబి శ్రీనివాసరావు తెలిపారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి..!

ప్రజాశక్తి-నెల్లూరు
రూరల్ మండలం పాత వెల్లంటి గ్రామంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పలువురు ఓటర్లను కలిశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, మండల కమిటీ సభ్యులు పూడిపర్తి జనార్ధన్, పల్లవరపు చెంచయ్య, పాదర్తి మస్తాన్, పాదర్తి నారాయణ, పాదర్తి రోశయ్య, పి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రజాశక్తి- వలేటివారిపాలెం :మండలం లోని పోలినేని పాలెంలో సిఐటియు, ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి పిడిఎఫ్ అభ్య ర్థులను గెలిపించాలని శనివరాం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. మార్చి 13న జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో పట్టభద్రుల ఎంఎల్‌సిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కలిసి అభ్యర్థించారు. సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్, ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాదాల రమణయ్య, సిఐటియు నాయకులు నేలకూరి వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ నాయకులు జి మోషే పాల్గొన్నారు.



సర్పంచ్‌కు కరపత్రం పంపిణీ చేస్తున్న దృశ్యం

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు
నగరంలోని చెన్నయ్ ఇన్‌ఫర్మేషన్ సెంటర్‌లో చెన్నయ్ నగరానికి చెందిన ప్రశాంత్ ఫెర్టిలిటీ రీసెర్చ్ సెంటర్ కు చెందిన వైద్యుల సహకారంతో నేడు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సెంటర్ నిర్వాహకులు రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన ఈ వైద్యశిభిరంలో గైనకాలజిస్టు డాక్టర్ గీతా హరిప్రియ హాజరుకానున్నట్లు తెలిపారు. సంతానం కలగని దంపతులు, పిల్లలు వద్దు అని భావించి ఆపరేషన్ చేయించుకొని తిరిగి మరలా సంతానం కావాలనుకొనే వారు ఈ వైద్యశిబిరానికి హాజరై వైద్యసేవలు పొందవచ్చున్నారు. ఈ వైద్యశిబిరంలో పాల్గొన్న వారికి రూ.5 వేలు విలువ చేసే స్కానింగ్, బ్లడ్, వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తా మన్నారు. అపాయిట్‌మెంట్ కోసం 9399999990, 9399999951 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.



పేదలకు ఆహారం పంపిణీ చేస్తున్న దృశ్యం

పేదలకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : ఆకలితో ఉన్న వారి ఆకలిని తీరుద్దాం.. వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అన్నదాత సుఖీభవ కార్యక్ర మంలో భాగంగా శనివారం కీర్తిశేషష్టులు కాళిదాసు భారతి వర్ధంతి సందర్భంగా కుమార్తెలు సురేఖ, గీతా సహకారంతో కందుకూరు పట్టణం విప్పగుంట రోడ్డులో మార్కెట్ యార్డు గోడ పక్కన నివాసం ఉంటున్న పేదలకు, పిల్లలకు మధ్యాహ్నం భోజనం ప్యాకెట్లు, గారెలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు దాతలకు కతజ్ఞతలు తెలిపారు. ఆ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, ఇన్నమూరి శ్రీనివాసులు, చీదెళ్ల కృష్ణ వురిమి శబరినాధ్, చీదెళ్ల మణికంఠ పాల్గొన్నారు.

జవహర్ అరెస్టుకు ఖండన

ప్రజాశక్తి -కందుకూరు : రాజమండ్రి పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, మాజీ మంత్రి కెఎస్ జవహర్‌ని పోలీసులు అక్రమంగా అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి కింద కూర్చో బెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ అధికారులు జగన్మోహన్ రెడ్డి దగ్గర మెప్పు పొందడం కోసం పనిచేయడంలో భాగంగా ఒక మాజీ మంత్రి దళితుడని కూడా చూడకుండా అవమానించడం హేయమైన చర్య అన్నారు.

నిందితులను అరెస్టు చేయాలి : టిడిపి

ప్రజాశక్తి- నెల్లూరు
గత ఏడాది అక్టోబరు 18న రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి ముఖ్య అనుచరులైన తాటి వెంకటేశ్వర్లు, పురుషోత్తం, మురారీ, సునీల్‌లతో కలుపుకొని మొత్తం 25 మంది దాడికి పాల్పడ్డారని టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ పేర్కొన్నారు. శనివారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాతంగి కృష్ణ, టిడిపి నాయకులు అల్లాబక్షులు మాట్లాడుతూ రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్వాతిముత్యం కమలహాసన్ డ్రామాలు మానుకోవాలని హితవు పలికారు. వైసిపి నాయకులు దాడికి, హత్యాయత్నానికి పాల్పడిన సమయంలో తాను దొరకలేదు కాబట్టి ఆ కోపాన్ని తన బండిపై చూపించారన్నారు. ఈ ఘటనపై స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినప్పటికీ స్పందన కానరాకపోవడంతో మైనార్టీ, ఎస్‌సి కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అక్కడ నుంచి నోటీసులు రావడం వల్లనే పోలీసులు అరెస్టులకు ఉపక్రమించారన్నారు. అక్టోబర్ 17న టిడిపి నాయకుడు అల్లాబక్షుపై రూరల్ ఎంఎల్ఎ అనుచరులు దాడికి యత్నించారని, ఆ సమయంలో అల్లాబక్షుకు అండగా ఉన్నానని అక్టోబర్ 18 ఉదయం తొమ్మిది గంటల సమయంలో రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అనుచరులు తనపై దాడి చేసి చంపబోయారని తెలిపారు. పురుషోత్తం సునీల్, మురారి, తాటి వెంకటేశ్వర్లు తోపాటు దాదాపు 25 మంది తనపై దాడి చేశారని, అందుకోసం వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేశారని ఆ సమయంలో చర్యలు లేకపోవడంతో తాను జాతీయ ఎస్‌సి కమిషన్‌ను సంప్రదించానని ఆ కమిషన్ నుంచి నోటీసులు వచ్చాకే పోలీసులు స్పందించారని తెలిపారు...తనపై దాడి చేయించింది రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అని దాడి కేసులో తలి నిందితుడు శ్రీధర్ రెడ్డి అని..ఆయన ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. సాబీర్ ఖాన్, జలదంకి సుధాకర్, దత్తాత్రేయ, రేవతి, అస్లామ్, వెంకట శేషు, ఇజ్రాయేల్, మారుతి, జహీర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

బహిరంగ సభకు తరలిరావాలి : వైసిపి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
'మా నమ్మకం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని వైసిపి మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ స్పష్టం చేశారు. మండలంలోని నరుకూరులో ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్నలి' 'మా నమ్మకం..నువ్వే జగన్" బహిరంగ సభకు ప్రతి గ్రామ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ఆయా గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రుహసారధులను సమీకరించేందుకు శనివారం అయన మండలంలో పర్యటించారు. శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేయడమే "మా నమ్మకం నీవే జగన్" కార్యక్రమం ముఖ్య ఉద్ధేశ్యమన్నారు. భారీ బహిరంగ సభకు మండలం లోని గ్రామ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



వైసిపి మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్



టిడిపి నిరసన

ప్రజాశక్తి -వెంకటాచలం : వచ్చేది టిడిపి పాలనేనని ఆ పార్టీ మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ పేర్కొన్నారు. వెంకటాచలంలో శనివారం టిడిపి ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో చంద్ర ాబాబును పోలీసులు అడుగడుగునా అడ్డుకోవడాన్ని నిరసిస్తూ నిరసన తెలిపారు. సిఎం జగన్మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసి సర్వేపల్లి క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. టిడిపి నాయకులు మునిస్వామి, రమేష్ నాయుడు, చక్రధర్, జోషి, రమేష్, మండలం టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



దుకాణంలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి - రాపూరు :రాపూరు పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయనికి సమీపంలో హైవే రోడ్డుపై ఉన్న పాత ఇనుము, ప్లాస్టిక్, పాత సామాన్లు కోనుగోలు చెసుకోనె దుకాణంలో శనివారం మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు. రూ. 50 వేల ఆస్తి నష్టం జరిగిందని దుకాణం యజమాని తెలిపారు.

శివాలయాలు కిటకిట..!



కందుకూరులో...



నెల్లూరులో...

ప్రజాశక్తి-నెల్లూరు :మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని శైవక్షేత్రాలు కిటకిటలాడాయి. శనివారం మూలాపేట ప్రాంతంలోని శివాలయం, తోటపల్లి గూడూరు మండలం కాటేపల్లి ప్రాంతంలోని సముద్రతీరాన వెలసియున్న శ్రీ కామాక్షి సమేత చంద్రశేఖర్ స్వామి దేవాలయం,జొన్నవాడలోని శ్రీ మల్లికార్జున స్వామి, కామాక్షితాయి ఆలయం,ఇందుకూరు పేట, మైపాడు సముద్ర తీరానున్న శివాలయం, వరికుంట పాడు, పెద్దిరెడ్డిపల్లిలో వెలసి యున్న త్రిపురేశ్వరస్వామి ఆలయం, కృష్ణపట్నం ప్రాంతంలోని కామాక్షి దేవి సమేత సిద్దేశ్వరస్వామి ఆలయం, దక్షిణ కాశీగా భక్తులు పిలుచుకొనే రామతీర్థంలో వెలసి యున్న కామాక్షి దేవి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం, సంగంలోని సంగమేశ్వరాలయం, సీతారామపురం ప్రాంతంలోని ప్రాచీన శైవక్షేత్రం సిద్దేశ్వరాలయం తదితర దేవాలయాలు శివ భక్తులతో కిటకిటలాడాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయంలో బందోబస్తు ఏర్పాట్లను ఎస్‌పి సిహెచ్ విజయరావు స్వయంగా పరిశీలించారు. మహా శివరాత్రి సందర్భంగా తోటపల్లి గూడూరు మండలం కాటేపల్లిలోని సముద్ర తీరాన ఉన్న శ్రీ కామాక్షి సమేత చంద్రశేఖర స్వామి దేవస్థానాన్ని ఆయన స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో బారికేడింగ్, క్యులైన్ల, ట్రాఫిక్, పార్కింగ్ పాయింట్ల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం బీచ్ ప్రాంతంలో భక్తుల రద్దీని పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పోలీసు సిబ్బంది భక్తుల మనోభావాలు దష్టిలో ఉంచుకొని విధులలో అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు.

ప్రజాశక్తి -ఉలవపాడు :మహాశివరాత్రి సం దర్భంగా మండల లోని పలు శైవక్షేత్రాలు కిటకిటలాడాయి. ఉలవపాడు, చాగొల్లు రాజు పాలెం మన్నేటికోట అమరలింగేశ్వర భక్తుల సందడి నెలకొంది. ఆలయ కార్యానిహ్వణ అధికారి జానకమ్మ ఆధ్వర్యంలో భక్తులకు అని ఏర్పాట్లు నిర్యాహించారు. అంనతరం అన్నదానం కార్యక్రమం జరిగింది.

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు స్కందపురి సోమేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన పెద్ద శివాలయంలో శివాభిషేకాలు, దర్శనాలు శనివారం జరిగాయి. ఇప్పటివరకు సుమారు 5 వేలమంది భక్తులు దర్శనం చేసుకున్నారు. వారికి ఎటు వంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఛైర్మన్ మోదడుగు వెంకట నరసిం హారావు, కార్య నిర్వహణాధికారి వి.రవికుమార్, కమిటీ సభ్యులు దాసరి శ్రీని వాసరావు, తాతా మానస జాలేంద్ర ప్రసాదాలు, మంచినీటి ప్యాకెట్లు అందజేసారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మహా శివరాత్రిని పురస్కరించుకుని శనివారం మండలంలోని శైవ క్షేత్రాలు శివ నామస్మరణతో మారుమ్రోగాయి. ముఖ్యంగా కాటేపల్లి సముద్ర తీరంలో ఉన్న కామాక్షి సమేత చంద్రశేఖర స్వామి శివాలయానికి భక్తులు కిక్కిరిసి పోమారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అసంఖ్యాకంగా తరలి రావడంతో "ఇసుక వేస్తే రాలని"అన్న వాతావరణం కనిపించింది. ఎస్ఐ కె. ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



సర్పంచ్‌ని సత్కరిస్తున్న దృశ్యం

'కాల్తిరెడ్డి'కి సన్మానం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు:ప్రజా సేవలో తరిస్తున్న మండపం పంచాయతీ సర్పంచ్ కాల్తిరెడ్డి సుబ్రమణ్యం (సుబ్బారావు)కు సన్మానం లభించింది. గత 20 ఏళ్లుగా శ్రీ కామాక్షి సమేత చంద్రశేఖర స్వామి దేవస్థానంలో ప్రతి సంవత్సరం మహా శివరాత్రి సందర్భంగా శివాలయంనకు విచ్చేసే వేలాదిమంది ప్రజలకు ప్రసాదాలు, అన్నదానం చేయడం తోపాటు పంచాయతీలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలల అభివద్ధికి సుబ్రహ్మాణ్యం విశేష సేవలందిస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలు, కషిని అభినందిస్తూ గతంలో మండపం పంచాయతీ గొల్లపాలెం ప్రాధమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసిన షేక్ అహహ్మద్ బాషా శనివారంసత్కరించారు. కాల్తిరెడ్డి చందు, కాల్తిరెడ్డి ఫణి, గొల్లపాలెం పాఠశాల పూర్వ విదార్థులు, గొల్లపాలెం పాల్గొన్నారు.



అభివృద్ధి కావాలంటే బాబు రావాలి:టిడిపి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ 40వ వార్డులో తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో శనివారం "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం 29వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు.వైసిపి పరిపాలన పై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ వార్డులోని ప్రజలతో మాట్లాడితే అర్థం అవుతుందన్నారు.ఈవార్డులో దోమల సమస్య విపరీతంగా ఉందని ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని, మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. కేవలం డబ్బులు వేసినంత మాత్రాన ప్రజల జీవితాలు బాగుపడవని, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా వైసిపి ప్రభుత్వం ఆలోచన చేయడం లేదన్నారు.కేవలం అరకొర సంక్షేమ పథకాల పైనే జగన్మోహన్ రెడ్డి దష్టిపెట్టి, అభివద్ధిని పూర్తిగా పక్కన పెట్టారనివిమర్శించారు.ప్రస్తుతం చూస్తేరాష్ట్రంలోదౌర్జన్యాలు అధికమయ్యాయని స్వయాన 14సంవత్సరాలుముఖ్యమంత్రిగా కొనసాగిన నారాచంద్రబాబు నాయుడు రోడ్డు షోను ఆపడం వైసిపి నిరంకుశపాలనకు నిదర్శనం అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలపై దాడులు పెరిగిపోయాయని, ఈమూడున్నరేళ్లలో వాళ్లకు ఏమి మేలు జరిగిందని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలోపరిపాలన బాగా ఉండేదన్న అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు.ఈసారి జగన్ మోహన్ రెడ్డికి ఓటు వేయకూడదని ప్రజలు నిశ్చయించుకున్నారని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం ఖాయం అన్నారు.కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్‌తోపాటు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపా ధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పోతుగంటి అలేఖ్య, గుత్తికొండ కిషోర్ బాబు, షేక్ రఫీ, దారంశెట్టి రవి, కుందుర్తి కిరణ్ కుమార్, తటవర్తి వాసు, ఉప్పుటూరు బాలగురుస్వామి, షేక్ మస్తాన్, అబ్దుల్ రహీం, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల కోడ్ ఉల్లంఘన..

ప్రజాశక్తి-వరికుంటపాడు



ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఓటర్లను ప్రభావితం చేసే నాయకుల ప్లెక్సీలను తొలగించడం తోపాటు వాహనాలపై ఉన్న రాజకీయ నాయకుల పోస్టర్లను తొలగించాలి. మండలంలో యర్రంరెడ్డి పల్లి పలు గ్రామాలలో ప్లెక్సీలు తొలగించ లేదు.పెద్దిరెడ్డిపల్లి, పలు గ్రామాలలో రేషన్ బియ్యం అందజేస్తున్న వాహనానికి 104 వాహనానికి సిఎం జగన్ చిత్రపటం ఉంది. దీనికి ఎన్నికల కోడ్ వర్తించదా అని పలువురు చర్చించుకుంటున్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న కాకర్ల సురేష్

ఆలయ అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి-ఉదయగిరి

శివాలయం అభివద్ధికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ విరాళం అందజేశారు. శనివారం మండల పరిధిలోని గండిపాలెం గ్రామంలో శివాలయంలో జరుగు ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి అన్నదానం చేశారు. ఆలయ అభివద్ధికి విరాళం అందచేసి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ గ్రామస్తులు ట్రస్ట్ అధినేతను శాలవాలు పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న దృశ్యం

మెగా రక్తదాన శిబిరం


ప్రజాశక్తి-బిట్రగుంట

ఆల్ ఇండియా గార్డ్ కౌన్సిల్ 58 ఫౌండేషన్ డే సందర్భంగా ఎఐజిసి సభ్యులు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. దానిలో భాగంగా నూతనంగా నిర్మించిన బిట్రగుంట రైల్వే స్టేషన్ ఒకటో నెంబర్ ప్లాట్‌ఫారంపై శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు రైల్వే ఏ గ్రేడ్ గార్డ్ మిట్ట మురళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తలసీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నపిల్లల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సుమారు 70 మందికి పైగా రైల్వే కార్మికులు రక్తదానం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎస్.ఎం.ఆర్, శేషయ్య, సి.సి.సి టి.రాజశేఖర్, విజయ భాస్కర్, ,రైల్వే సిబ్బంది, అధికారులు, హెల్పింగ్ సొసైటీ వారి సకారంతో నిర్వహించినట్లు సభ్యులు తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న కారు
వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు :బైక్‌ను కారు ఢీకొంది. దీంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈసంఘటన మండల పరిధిలోని జడదేవి మలుపు వద్ద శనివారం చోటుచేసుకుంది. 108సమాచారం మేరకు.. మండలం లోని అలివేలు మంగాపురం గ్రామానికి చెందిన సవనం రమణయ్య బైక్‌పై వెళుతున్నాడు. జడదేవి వద్ద వేగంగా వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్నా ద్విచక్ర వాహనాన్ని ఢీ కొంది. దీంతో రమణయ్యకు తీవ్రగాయాలయ్యాయి. గాయ పడిన వ్యక్తిని 108 సహాయంతో పామూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

పలుచోట్ల మహాశివరాత్రి వేడుకలు



ఉదయగిరిలో

ఉదయగిరి

ఘటిక సిద్దేశ్వరం ఆలయంలో జరుగు ప్రత్యేక పూజల్లో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నె బోయిన చెంచల బాబు యాదవ్ పాలొన్నారు. శనివారం శివరాత్రి సందర్భంగా ప్రత్యేక అలంకరణలతో ముస్తాబైన ఘటిక సిద్దేశ్వర ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలో పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో దుత్తలూరు మాజీ ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్రబాబు, కప్ప ప్రభాకర్ రాజు, రమణయ్య, అంబటి మస్తాన్, కాకు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



వరికుంటపాడులో

వరికుంటపాడు

మండల పరిధిలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో వెలసి ఉన్నటువంటి శ్రీ త్రిపురేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చినటువంటి భక్తులకు ఆలయ అర్చకులు ఆనంద శర్మ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయాన్ని పలు రకాల విద్యుత్ దీపాలంకరణలతో సుందరంగా తీర్చి దిద్దారు.



సీతారామపురంలో అన్నదానం

సీతారామపురం

మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని పొలంగారి పల్లి, సిద్దేశ్వరం లోని దేవస్థానంలకు వచ్చే వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం, మజ్జిగ, తాగునీరు, ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. మరికొన్ని చోట్ల అన్నదానానికి విరాళాన్ని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ నిర్వాహకులకు అందజేశారు. అనంతరం పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఆత్మకూరులో

ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని శివాలయంలో వెలసియున్న శ్రీ అన్నపూర్ణేశ్వరి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మాజీ శాసన మండల సభ్యులు బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా పాల్గొన్నారు.. భక్తులతో ఆలయం కిటకిటలాడింది.కార్యక్రమంలో కౌన్సిలర్ కోడూరు కౌసల్యమ్మ , డాక్టర్లు షకీలా, శ్రావణ్ కుమార్, మేకపాటి దీప్తి, బొమ్మిరెడ్డి తారకనాథరెడ్డి దంపతులు , పులిమి శైలజా రెడ్డి , చంద్రా వెంకటసుబ్బ నాయుడు ,కాశీనాయన ఆశ్రమంలో దుర్గా మల్లేశ్వర లకు దుర్గా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిరామ్ ఆసుపత్రి అధినేత డాక్టర్లు శ్రావణ్ కుమార్, మేకపాటి దీప్తిల ఆధ్వర్యంలో భక్తుల కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఉచితంగా వైద్యం చేసి మందులు అందజేశారు.



విడవలూరులో



అల్లూరులో


అల్లూరు

మండలంలోని ఇస్కపల్లి గ్రామంలో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, సతీమణి జ్యోతి, టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జెడ్‌పిటిసి సభ్యులు బీద గిరిధర్ ఆయన సతీమణి సుజన ప్రత్యేక పూజలు చేపట్టారు.హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు.

విడవలూరు

మండల పరిధిలోని రామతీర్థం గ్రామం నందు వెలసి ఉన్న కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామికి మహాశివరాత్రి పర్వదినాన ప్రత్యేక పూజలు వేకువ జాము నుంచే ఆలయ ప్రధాన అర్చకులు చే ఘనంగా నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు రాత్రి 11 గంటల నుంచి జీర్ణం ధర్నా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తామని ఆలయ ఈవో తెలియజేశారు ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి తదితరులు పాల్గొన్నారు

నెల్లూరు



ఆత్మకూరులో పూజలు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నెల్లూరు పెన్నా నదిలోని సైకత లింగేశ్వరునికి పినాకిని స్విమ్మర్స్ సంఘం సభ్యులు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు మోపూరు పెంచలయ్య మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా సైకత లింగేశ్వరునికి అర్ధనారీశ్వరుని అలంకారం చేసి పూజలు నిర్వహించామని తెలిపారు. నెల్లూరు పొర్లుకట్ట ప్రాంతంలోని పవిత్ర పెన్నా నదిలోని సైకత లింగేశ్వరునికి గడచిన 15 సంవత్సరాలనుండి ప్రతినిత్యం పూజలు జరుపుతున్నామని, కార్తీక మాసం, మహాశివరాత్రి పర్వదినాలలో ప్రత్యేక అలంకారాలు చేసి విశేష పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈరోజు గంధం, కుంకుమ, పూలతో అలంకరించి, విభూది, తేనె, కొబ్బరినీళ్ళు, గంధం, పంచామతాలతో అభిషేకాలు నిర్వహించామని తెలిపారు. పూజల అనంతరం ప్రసాదాలు వితరణ కార్యక్రమం జరిపారు. ఈ పూజా కార్యక్రమంలో మునేంద్ర, శేషుబాబు, బుజ్జయ్య, నాగేంద్ర, పుల్లారెడ్డి, నాగరాజు, చుక్క లింగం, సుధాకర్, అమరేంద్ర, శేఖర్, కొండయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

కాన్వాయ్‌ని అడ్డుకోవడం దుర్మార్గం

ప్రజాశక్తి-కావలి.

తూర్పుగోదావరి జిల్లాలో శుక్రవారం చంద్రబాబునాయుడు పర్యటనలో ఆయన కాన్వాయ్, ముందుకు వెళ్లకుండా పోలీసులు అడుగడుగునా అడ్డగింతను నిరసిస్తూ శనివారం కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బా నాయుడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.తొలుత పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ట్రంకు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న అరాచ కాలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా స ు బ్బా నా య ు డ ు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నేతలు చేపడుతున్న పాదయాత్రలు, రోడ్ షోలు అ డ ్ డ ు క ో వ డ ం దుర్మార్గమన్నారు. ప్రతిపక్ష నేతల పర్యటనలకు వస్తున్న ప్రజాస్పందనను చూసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వణికి పోతున్నారని, అందుకే అడుగ డుగునా ఆటంకాలు కలిగిస్తున్నారని తెలిపారు. వేలమంది పోలీసులను మోహరించి టిడిపి శ్రేణులను భయభ్రాంతులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోకేష్ పాదయాత్రను అడ్డుకు నేందుకు ప్రతిరోజు వైసీపీనేతలు ప్లాన్ వేస్తున్నారన్నారు. పాదయాత్రకు జనంపోటెత్తుతున్నారని అన్నారు.ఈ రెండు కార్యక్రమాలను అడ్డుకోవడానికి జగన్ చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు."రౌడీ మూకల పాలనలో రాష్ట్రానికి ఇదేమి ఖర్మ "అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి కుటుంబ సభ్యులం దరూ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

స్వర్ణకారుల అభివద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలని జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన నగర నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులతో కలిసి నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 278వ రోజుకు చేరుకుంది. శనివారం మహాశివరాత్రి పర్వదినాన 47వ డివిజన్ కొరడా వీధిలో నిర్వహించారు. ఈ ప్రాంతంలో ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఆ శివయ్య ఆశీస్సులు ఎప్పుడూ మనపై ఉండాలని, మంచి రోజులు రావాలని అభిలాషించారు. ఈ ప్రాంతంలో పర్యటిస్తుంటే గిడ్డంగుల్లో పనిచేసే స్వర్ణకార కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు తన దష్టికి వచ్చాయన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో పెట్టుబడిదారులు, కార్పొరేట్ జ్యువెలరీలను ఏర్పాటు చేసి స్వర్ణకారులను దెబ్బ తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అద్దెలు కట్టలేక కుటుంబాలను పోషించుకోలేక స్వర్ణకారులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. చూపు మందగించిన స్వర్ణకారులకు నెలకు కనీస పింఛన్ 3 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం స్వర్ణకారుల సమస్యలపై స్పందించకపోతే త్వరలో ఏర్పాటు కాబోయే పవనన్న ప్రభుత్వంలో తామే తీరుస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయ చదరంగం

ప్రజాశక్తి-నెల్లూరు

రూరల్ నియోజకవర్గంలో రాజకీయ చదరంగం ప్రారంభమైంది. రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన ఫోన్ ట్యాపింగ్‌కు గురైందని, అవమానం, అనుమానం ఉన్న దగ్గర తాను ఇమడలేనంటూ బాహాటంగా ధిక్కారస్వరం వినిపించారు. వెంటనే వైసిపి అధిష్టానం రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డిని నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. చిక్కిందే అవకాశంగా భావించిన రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రూరల్ నియోజకవర్గంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని, అపరిష్కృతంగా మిగిలిపోయి ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, ప్రభుత్వం స్పందించని పక్షంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తామంటూ ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఇంతటితో ఆగకుండా నాలుగు నెలల క్రితం టిడిపి ఎస్‌సిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ పై వైసిపి నాయకులు చేసిన దాడి హత్యాయత్నానికి సంబంధించిన ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసు విచారణ పోలీసులు వేగవంతం చేశారు. అందులో భాగంగా ఈ కేసులో నిందితుడుగా పేర్కొంటున్న వైసిపి నగర అధ్యక్షులు తాటి వెంకటేశ్వర్లును బొల్లినేని సెంటర్‌లో వేదాయపాళెం పోలీసులు సాయంత్రం 5-6 మధ్యలో అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న తాటి వెంకటేశ్వర్లును పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లకుండా రాత్రి 11 గంటల వరకు పోలీసు వాహనంలోనే పలు ప్రాంతాల్లో తిరుగుతూ కాలయాపన చే శా రు.

వీక్షణం

ఈ స వ ా చా ర ం తెలుసుకున్న రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హుటాహుటిన వేదాయపాళెం పోలీసు స్టేషన్‌కు వెళ్లగా అక్కడ తాటి వెంకటేశ్వర్లు కనిపించలేదు. తన సహచరుడు కనిపించకపోవడంతో వెంటనే డిఎస్‌పి శ్రీనివాసులరెడ్డికి ఫోన్ చేశారు. తాటి వెంకటేశ్వర్లను ఎస్‌సి,ఎస్‌టి,అట్రాసిటీ కేసుకు సంబంధించి అదుపులోకి తీసుకున్నామని, 24 గంటల వ్యవదిలో కోర్టుకు హాజరు పరుస్తామని చెప్పడంతో కోర్టులోనే న్యాయపోరాటం చేస్తామంటూ రూరల్ ఎంఎల్‌ఎ వెనుదిరి వెళ్లారు. మరో అర్థగంటలోపు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అనుచరులు, రూరల్ నియోజకవర్గ పరిధిలోని జావిద్, మన్నేపల్లి రఘు అను ఇద్దరు వైసిపి కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. రూరల్ నియోజకవర్గంలో ఎంఎల్‌ఎ అనుచరులను పోలీసులు వరుస అరెస్టు చేయడంతో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వైసిపి నాయకులు సజ్జల రామకృష్ణపై కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసిపి నాయకుల, కార్యకర్తల అరెస్టుకు సంబందించి నగర డిఎస్‌పి శ్రీనివాసులరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించి మరో 7 మంది నిందితులను అరెస్టు చేయాల్సి ఉందని, వారిలో రూరల్ ఎంఎల్‌ఎ కూడా ఉన్నాడంటూ ప్రకటించారు. మరో ప్రక్క టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ మీడియా సమావేశం ఏర్పాటు చేసి తనపై దాడికి పాల్పడింది 11 మంది కాదు 25 మంది అని ప్రకటించారు. ఈ వరుస ప్రకటనలతో రూరల్ నియోజకవర్గంలో ఏర్పడిన రాజకీయ చదరంగం ఏ రోజు ఏ నాయకుడిని, కార్యకర్తను అరెస్టు చేస్తారో అన్న ఆలోచనలో తలలు పట్టుకుంటున్నారు. శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని ప్రయివేటీకరణ చేయవద్దంటూ 396 రోజులుగా ఉద్యోగులు, కార్మికులు, ట్రేడ్ యూనియన్లు చేస్తున్న నిరసన కార్యక్రమానికి తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ఆయా సంఘాలు ప్రకటించాయి. కేంద్రంలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల దృష్ట్యా (అదాని అవినీతి వ్యవహారం) యాజమాన్యం నుంచి స్పష్టమైన పరిశ్రమను ప్రయివేటీకరణ చేయమంటూ తమ నిర్ణయాన్ని వెలువరించాయి. యాజమాన్యం తిరిగి తన మనస్సు మార్చుకొని థర్మల్ విద్యుత్తు పరిశ్రమను ప్రయివేటీకరణ చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభిస్తే తిరిగి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామంటూ కార్మిక, ఉద్యోగ, ట్రేడ్ యూనియన్లు ప్రకటించాయి. మున్సిపల్ కార్మికులకు ముఖ హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఏఎస్ పేట ప్రాంతంలో దర్గాలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు కారణమౌతున్న పిఠాధిపతి హఫీజ్ పాషాను తొలగించాలంటూ ఆవాజ్, ఐద్వా సంఘాలు ఆందోళన కార్యక్రమం చేపట్టాయి. ఈ ఆందోళనకు స్పందించిన ప్రభుత్వం పీఠాధిపతి హఫీజ్ పాషాను విధుల నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.



పూజల్లో పాల్గొన్న పోర్టు సిఇఒ జిజెరావు

పోర్టులో ప్రత్యేక పూజలు

నెల్లూరు: ఆదాని కష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా కష్ణపట్నం గ్రామంలోని సిద్దేశ్వరాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఆదాని కష్ణపట్నం పోర్టు సిఇఒ జిజేరావు స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు . ముందుగా ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా శివుని కరుణ కటాక్షాలు ప్రతి ఒక్కరీపై ఉండాలని ఆకాంక్షించారు. అతి పురాతనమైన కష్ణపట్నంలో వెలిసిన సిద్దేశ్వరాలయంలో మహాశివరాత్రి నాడు స్వామి దర్శన భాగ్యం కలగడం ఆనందదాయకమన్నారు. అదాని కష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో కష్ణపట్నంలో మహాశివరాత్రి పురస్కరించుకొని భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. రాత్రి సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మోహిత్ శేకావత్, గంట వేణుగోపాల్, గణేష్ శర్మ, పోర్ట్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆక్రమణకు గురైన శ్మశాన స్థలం

ఆక్రమణలో శ్మశాన స్థలం

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని పురిణి పంచాయతీ కొత్తపాలెం గ్రామంలోని శ్మశాన స్థలం పూర్తిగా ఆక్రమణకు గురి కావడంతో ఆ ప్రాంతానికి చెందిన ఎరుకలవారు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. 3.70 సెంట్లు విస్తీర్ణం కలిగిన ఈ శ్మశాన వాటిక పూర్తిగా కబ్జాకు గురై ప్రస్తుతం 5 సెంట్లు మాత్రమే మిగిలిందని తెలియ జేశారు. ఈ గ్రామంలో ఆక్రమణలు పెచ్చు మీరడంతో శ్మశానాల సైతం కబ్జాదారులు లెక్కచేయడం లేదని గ్రామస్తులు వాపోయారు. గతంలో పలుమార్లు అధికారులకు విన్నవించినా సంబంధిత విషయాన్ని పెడచెవిన పెడుతున్నారని వివరించారు. మా గ్రామంలో ఎవరైనా చనిపోతే పూడ్చిన గోతిలోనే మరలా పూడ్చాల్సి వస్తుందని బోరున విలపిస్తున్నారు. ఈ గ్రామంలో తమతోపాటు పల్లె కాపులు ఉన్నప్పటికీ వసతులు లేని కారణంగా వారికి సంబంధించిన పంట పొలాలలో అంత్యక్రియలు నిర్వహించు కుంటున్నట్లు వ్యాఖ్యానించారు. మా సమస్య పట్ల కలెక్టర్ స్పందించాలని కోరారు. ఈ విషయాన్ని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గాన్ని చూపుతానని వివరించారు. ప్రభుత్వం ద్వారా స్థల సేకరణ చేపట్టి న్యాయం చేయాలని అధికారులను కోరారు.

వ్య.కా.స.కేంద్ర కమిటీ సభ్యులుగా పుల్లయ్య

ప్రజాశక్తి-అనంతసాగరం

వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత మహా సభలు వెస్ట్ బెంగాల్ రాష్ట్రం లోని హౌరాలో జరిగిన మహాసభలో కేంద్ర కమిటీ సభ్యులుగా శనివారం ఎన్నుకోవడం జరిగింది. ప్రస్తుతం ఆయన నెల్లూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగా పనిచేస్తున్నారు. అనంతసాగరం మండలం, వ్య.కా.స. ఇతర ప్రజాసంఘాలు, సిపిఎం మండల కమిటీ తరుపున అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు.

అభివృద్ధి పనులు వివరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన "మా నమ్మకం నువ్వే జగన్" కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరంలోని 6, 7, 8 డివిజన్లకు సంబంధించి స్టోన్హౌస్పేటలోని ఎస్.బి.ఎస్. కళ్యాణ మండపంలో, అలాగే 50, 51, 52 డివిజన్లకు సంబంధించి రంగనా యకులపేటలోని బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ నందు కన్వీనర్లు, నూతనంగా నియమించిన గహసారథులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనీల్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి నూతనంగా గహసారథులను నియమించి ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వంలో ఏం చేసింది.. మన ప్రభుత్వంలో ఏం చేస్తున్నాము అనే తేడాను ప్రజలకు తెలియజేస్తూ వారి మద్దతు కోరాలని గహసారథులకు సూచించారు. కన్వీనర్లతోపాటు వలంటీర్లు, గహసారథులు ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వారికి పూర్తి భరోసా కల్పించాలన్నారు.

శెట్టిగుంటరోడ్డులో రోడ్డు పనులు పూర్తి చేశామన్నారు. సర్వేపల్లి కాలువ పనులు త్వరలో పూర్తి అవుతాయని, నవాబుపేట ప్రాంతంలో రోడ్డు ప్యాచ్ పనులు, ఈ విధంగా అనేక అభివద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని, ప్రతి సంక్షేమం, అభివద్ధి పనుల గురించి ప్రజలకు పూర్తిగా వివరిస్తూ ముందుకెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మద్దినేని మస్తానమ్మ, కిన్నెర మాల్యాద్రి, మొగళ్ళపల్లి కామాక్షిదేవి, లక్ష్మి కాల సాహిత్య, షేక్ అస్మ, ఎ.పి. ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొణిదల సుధీర్, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.